# ఘాలిమ్మిన చోటు

వై. రాంబాబు శాయి

ఊరు కొత్తది కాదు. అలనాడెప్పుడో రెండు రోజుల పాటు ఇదే గ్రామంలో విడిది చేయవలసి వచ్చింది. ఏడేళ్ళ క్రితం ముచ్చట అది. ఊరవతల కోనేరూ- కోనేటి పక్క కోవెలా- కోవెలలో కోదండరామస్వామీ లీలగా గుర్తులేక పోలేదు. అన్నిటి తోటు- అలుపూ సొలుపూ ఎరగకుండా అన్ని క్షణాలనూ, ఆనందంగా చిరునవ్వు లు చిందించుకోడానికి మాత్రమే ఉపయోగించుకునే సోమరాజూ తలపున మెదిలాడు.

కుడి చేతిలో సంచీ బరువుగా ఉంది. బస్సు లేపిన ధూళి అణిగే వరకూ అక్కడే నిలుచున్నాను. ఎదురుగ్గా- ఆకాశం మీద- ఆనాటి కర్తవ్యాన్ని ముగించుకు పోతో తున్నవాడు- ఎర్రగా కనిపించాడు. రెండడుగులు వేసి, కిళ్లీ బడ్డీ దగ్గర పిలకతో సన్న మీసాలున్న ఆసామీని మతాబా పెట్టెలు రెండిమ్మని అడిగాను. కొట్టు యజమాని దారుడు నా వంక పరీక్షగా చూశాడు.

చేతిలో సంచీని బల్లమీదపెట్టి కళ్ళజోడు తీసి పంచె తో తుడుచుకున్నాను. తెల్ల మతాబా పొగ గుండెల నిండా పీలుస్తు, బడ్డీపై మహారాజా మాదిరి కూచున్న మనిషిని పరికించాను. అతగాడు అమాంతం క్రిందికి దూకాడు.

"గురూగారూ ! నమస్కారం సార్ ! మీరా కాదా అని చూస్తున్నా....భలే వారే... ....ఎన్నిరోజులైపోయిందిసార్ మిమ్మల్ని చూచి.... అరెరే.... నిలబడే వున్నారు ....కూచోండి...."

నిజంగా తెల్ల మతాబా వెలిగించాను. అతనే సోమరాజు.

ఏడేళ్ళనాడు సోమరాజు పిలక జుట్టుతో. గిరజాల జుత్తుతో, పళ్ళ మధ్య బిగించిన కరీంబీడీ పొగలతో- పటంటి శరీరంతో చూడ ముచ్చటగా ఉండేవాడు. అప్పట్లో అతడి వయస్సు పదిహేనో, పదహారో ! స్కూలుకు వెళ్ళేసమయంలో నైనా అతని చేతిలో డిటెక్టివ్ నవలో, జానపదగాథో సాక్షాత్కరించేది. అటువంటి వాడు- ఇప్పుడు- కిళ్ళీ బడ్డీపై సాక్షాత్కరించాడు. కాకీ చొక్కా, అదే జాతి పాంటూ వేసుకున్నాడు. మనిషి సన్నపడ్డాడు. మునుపటి చురుకుతనం కొంత తగ్గినట్లనిపించింది.

పొడుగాటి బల్లమీద కూచుని, సిగరెట్ పొగను అంతృప్తిగా పీల్చుకున్నాను.

"చాలా మారిపోయావు రాజూ !" అన్నాను.

సోమరాజు సిగ్గుపడుతూ నవ్వాడు. మునుపటి మొహమే. ఏళ్లయినా- మునుపటి సౌందర్యం కోలుపోనట్లు- సోమరాజులో ఎన్ని మార్పులు జరిగినా- అతనిలోని ఆ సౌందర్య రేఖ మాత్రం చలనరహితంగా ఉంది. మాసిన పడ్డ బుగ్గల్లోంచి ఒకకొత్త అందం మెరుపు లాగా అతని కళ్ళల్లోకి దూకి, కాంతితో వెలుగుతున్నది. ఆ అందాన్ని వ్యాఖ్యానించడం కొంచెం కష్టమే!

"ఇంకా ఏమిటి విశేషాలు ?"

అతనేమీ చెప్పలేదు. రెండు మూడు క్షణాలు నా ముఖంలోకి చూశాడు.

"ముందు మన వాళ్ళింటికి వెడదాం గురూ గారూ. అప్పైన విశేషాలు తీరిగ్గా చూసుకుందాం" అన్నాడు సోమరాజు.

అతనికి చెప్పింది ఒప్పు. చెక్కలు ఒకదాని వక్క ఒకటిచేర్చి అంగడి మూసి, బీగం వేసి, అతను నా ట్రావెలింగు, బేగు చేతిలో పుచ్చుకుని, "రండి గురూగారూ !" అంటూ ముందడుగు వేశాడు.

రాజవీధికి ఓయాభై గజాల దూరంలో- దక్షిణ దిక్కు వీధిలో చివరగా రాజ ప్రసాదం వంటి సౌధం. సోమరాజు దారి చూపుతూంటే- మెట్లెక్కి, చావడి దాటి లోపలి యింట్లో అడుగు పెటాను.

చిరు చీకటి క్రమంగా నేలమీదికి దిగుతూన్న వేళ. సాయంకాలపు నీరెండ పలచనౌతూన్నదేమో- లోపల ప్రవేశించిన నాలుగైదు క్షణాల వరకూ నా కంటి కేమీ కనిపించలేదు. సన్నని తెల నాకళ్ల ముందు అలముకుని, సకలవస్తు సంచయమూ నల్లని చీకటి తాలూకు ప్రతినిధులుగా మాత్రమే కనిపించాయి.

నా మానాన నన్ను వదలి సోమరాజు ట్రావెలింగ్ బేగ్‌తో సహా లోపలకు అంతర్ధాన మయ్యాడు. చుట్టూ అలముకున్న కొత్త చీకటిలో శిల్పం మాదిరి నిలబడి ఉన్నాను. లోపలనించి సోమరాజు సంభాషణ అలతిగా చెవులకు అందుతూనే ఉంది,

"అత్తమ్మా ! వచ్చిన వారెవరో తెలుసునా.... హుం.... చూసే- ఆశ్చర్య పోతావు. 'ఔరా' అని వేసుకున్న నీ వేలు మరి ముక్కుమీంచి తీసుకోలేవు. ఈ సోమరాజంటే...."

"చాల్లేవోయ్ నీకోతలు.... చూదాం నడు...."

ఏడేళ్ళ తరువాత ఆ సన్నని, అందమైన కంఠం వినిపిస్తూ ఉంది. ఆకాశదేవత ఇంకా ఒత్తి ఒత్తి పలుకు తున్నట్లుగా ఉంది,

చీకటికి నాకనుపాపలు సర్దుకున్నాయి. నిజానికి ఇంకా బయట చాలా వెలుగుంది. కాని, ఈ యింట్లో చీకటి ఎక్కువగా అలముకున్న అనుభూతి కలుగుతోంది. మెల్లగా తలెత్తి గుమ్మంవంక చూచాను. నాకళ్ళు నన్ను మోసపుచ్చుతున్నాయా అనిపించింది.

సన్నగా, శలాకలా, ఓమాదిరి ఎరుపుగా సామాన్యమైన అందంతో ఉండే ఇందిర- కళ్ళు తాటించి మళ్ళీ చూచాను. ఇందిర ముఖంమీద సిగ్గూ, ఆత్రమూ, ఆనందమూ క్షణక్షణానికిరంగులు మార్చుకుంటున్న చిరునవ్వుచిత్రంగావిరిసింది. ఆమెశలాక పోలిక లేదు. బొద్దుగా ఉంది. ముద్దుగావుంది. పచ్చని ఛాయలో వుంది. ముఖంలో నిండుదనం వచ్చింది. ఆమెను ఆ యింట్లో చూచాను గనుక పోల్చగలిగానుగాని - పొరపా



WELLS FOR IRRIGATION



CONCRETE THRASHING FLOORS



GRAIN STORAGE BINS OR SILOS



LOW COST HOUSING

In all these and many more

**K. C. P. BRAND**

**DURGA BRAND**

**PORTLAND CEMENT**

**-RENOWNED FOR STRENGTH & STABILITY-**

play a constructive role

*PLEASE WRITE TO US FOR FREE TECHNICAL ADVICE*

MANUFACTURED BY :

THE K. C. P. LTD.
(RAM KRISHNA CEMENTS)
MACHERLA.

THE ANDHRA CEMENT Co., LTD.,
VIJAYAWADA.

నేను నురేక్కడైనా చూచి ఉంటే - ఎవరో అని భ్రమపడి ఉండేవాడిని.

నారాకను ఇంకా నమ్మనట్టు ఆమె చూపులు మరీ పరీక్షగా చూస్తున్నాయి నన్ను. రెండడుగులు ముందుకు వేశాను.

"ఏం బావా! ఇన్నాళ్ళకు దయకలిగిందా మామీద?"

మాట మరింత నిండుదనాన్ని పుణికి పుచ్చుకున్నది. చిలిపిగా మాట్లాడే ఇందిర. నెమ్మదిగా, కమ్మగా మాట్లాడడం నేర్చుకున్నది. ఆమె ప్రశ్నకు నేనేమని సమాధానం యివ్వను? ఇన్నాళ్ళుగా ఇంటి ప్రతి ఉత్తరంలోనూ ఒక్కసారి నన్ను వచ్చిపొమ్మని రాస్తూనే ఉంది.

ఇందిర ప్రశ్నకు నా చిరునవ్వే సమాధానమైంది.

"బావగారికి బహూశా మాటలు రాకుంటా పల్లెటూళ్ళోవున్న మరదలిని మరిచిపోవడంలో తప్పులేదు."

చిలిపితనం తొంగిచూచింది. కనుకొలకుల్లో వింతభావం వెలువడింది. సోమరాజు ఏమీ నా తరపున వకాల్తా పుచ్చుకున్నాడు.

"అదేమిటమ్మా! రాకరాక ఇంటికి వచ్చినవారిని అలా వీధిలోనే నిలబెట్టి ప్రశ్నలు అడగడం ఏం మర్యాద! రాత్రంతా నిద్ర లేక ప్రయాణంచేసి వచ్చినవాడిని ఆదరించవలసిన తీరేనా యిది—"

సోమరాజు ప్రశ్నలు మరీ అధికమౌతాయని భయపడిందో ఏమో - ఇందిర ఇంకా నవ్వుతూ—"బావా! నీ తరపున వకాల్తా ఉంది. నీతో వాదించలేను. ముందు నీకు విశ్రాంతి తీసుకోడానికి తగిన వసతులన్నీ కల్పించి - ఆపైన చెబుతానేమి" అంది - అనేసి, సోమరాజువంక చూచి - "ఇంకా నువ్వు సంచీచేత్తోపట్టుకుని నిలబడేఉన్నావా? అతిథిలోపల.... అదిగో .... ఆగదిలో పెట్టు" అని అజ్ఞాపించింది. సోమరాజు సంగం విని నిష్క్రమించగానే, ముఖం ఇటు తిప్పింది. ఆమె కళ్ళలో నీళ్ళునిండి ఉన్నాయి. ముఖం ఎర్రబడింది. ఏమో స్పష్టంగా తెలియరాని భావంతో సతమతమవుతూ, ఉప్పొంగిన సముద్రం మాదిరి ఒక్క పెట్టున ముందడుగువేయబోయి, నిలదొక్కుకుంది.

గమనిస్తూనే ఉన్నాను. రెండుక్షణాలు అలాగే నిలిచింది.

"బావా!" అంది మెత్తగా: ఏదో చెప్ప బోయి ఆగింది. సోమరాజు వస్తున్న జాడ పసిగట్టిందేమో — "అరె! యింకా అట్లా నిలబడి వున్నావు. నడుస్వామీయింక. ముందు స్నానం చెయ్యాలి. ఆపైన బువ్వతిండువుగాని. నాన్నగారా పాపం! అయ్యవారు బస్సులో కష్టపడి చేస్తూ కూచున్నారేమో-" అని తొందర పెట్టింది.



ఒంటిమీది చొక్కా అప్పటికే తడిచి ముద్దయిపోయింది. చొక్కాని మెల్లగా విప్పుతూ "అన్నయ్య కనిపించరేం" అని అడిగాను.

"అన్న! ఆయన వెయ్యేళ్ళ పూజారి. ఊరంతా తిరిగి ఏ గంటకు యింటికివస్తారో తెలీదు."

కంటికి నిదలేనివేళ, చల్లని నీట మునిగితే, మనసు తేలిక పడుతుంది. తల మీది నుంచి నీళ్ళు ఒంటిమీద కురుకుతూంటే, ఎక్కడలేని ఉత్సాహం పుట్టుకువచ్చింది. ఈలపాట పాడుకున్నానేమో సరిగా గుర్తులేదు. తల తుడుచుకుంటూన్నవేళ, గతం తాలూకు మధుర ఘట్టాలన్నీ తలపునమెదల సాగాయి. సంచీలోని చలువ ధోవతిని ఒంటిమీద మార్చుకుని, టెరిలిన్ లాల్చీ తొడుక్కుని వాలుకుర్చీలో మేను వాల్చి, నన్ను నిద్ర మాత్రమే పరుచుకున్న ఆ గదిలో నిద్ర నన్నుగుర్తు తెచ్చుకుంటూ మునిగిపోయాను.

"బావా! భోజనం చేదూగాని-లే!" అని పిలిచింది ఇందిర.

నాకు వినిపించినట్లుగా ఉందిగాని - విని పించనట్టే కూర్చుండిపోయాను. ఇరవై ఏళ్ళ క్రితం తుకులో - ఎక్కడో ఏ మూలనో ఉండ్డ మధుర స్మృతులుకొన్ని చిరునవ్వు ముఖాలతో బయట పడుతున్నాయి.

బ్రహ్మచారిని. అయ్యరువారి కరుణా కటాక్షాలపై ఆధారపడిన వాడిని. ఆ కంఠ మూ కమ్మగా కుడువ పెడతానంటే, సంకోచమెందుకు? నా కిష్టమైన గారెలు నిమిషాలలో తయారై ఘుమ ఘుమ లాడుతున్నాయి. ఒక వైపు గుత్తివంకాయ - మరో వంక ఉల్లిసాంబారు. ఆపై మెంతిపులుసు. ఇవిచాలునాకు ఆయాసం సమకూర్చేందుకు. ఉత్ప్రేక్షకాదుగాని - కడుపు చాకలిబాన అయిందనడం స్వభావోక్తి.

ఒక్క పలుకైనా లేకుండా భోజనం ముగించి, తాంబూలం సేవిస్తూ కూచున్నం తలో సోమరాజు సాక్షాత్కరించాడు.

"వండిసార్! అట్లాసినిమాహాలుపరకూ పోయొద్దాం" అన్నాడు. తప్పలేదు. బయలు దేరాము.

"గురూ గారూ! మీకోకథ చెప్పాలని ఉంది....' అన్నాడు సోమరాజు. నాప్రక్కగా నడుస్తూ! అతని భుజంమీద చేయివేసి, దగ్గరగా తీసుకుంటూ....

"వింటాను" అన్నాను.

నా చిన్నతనంలో చూచిన యింగ్లీషు సినిమా ఒకటి ఆడుతోంది - ఆటూరింగ్ సినిమా హాలులో: హాలుకు కొంచెం ఎడంగాఉన్న పచ్చిక బయలులో చోటు చేసుకున్నాము. సోమరాజు కథ చెప్పడం ప్రారంభించాడు. సిగరెట్ పొగ నాఊపిరి తిత్తుల లోపలికి వెడుతూ బయటికి వస్తోంది.

ఇరవై మూడేళ్ళ సోమరాజు ఒక స్త్రీని ప్రేమించాడు. ఆమెకోసమేతను బ్రతుకుతున్నాననుకున్నాడు. ఆమె ప్రేమ తప్పక తనకు లభిస్తుందని ఆశించాడు. ఉరకలు పెట్టే వేడిరక్తం. అతనిది. అలా భావించడంలో తప్పులేదు. కాని, పరిస్థితులు చిత్రమైనవి. అవిమన ప్రేమలనూ, అనురాగాలనూ ఒక పట్టాన సక్రమంగా సాగనీవు.

"ఆ స్త్రీ ఎవరో మీకు చెప్పలేను. ఆమెను నిజంగా ప్రేమించాను. అయితే నేమి, ఆమెకు నేను ఈ విషయం చెప్పలేను. చెప్పడానికి నామనస్సు అంగీకరించడంలేదు. అలా అని నా ప్రేమకథను నాలో అణచుకోలేకుండా ఉన్నాను. ఎన్నో, రాత్రులు ఎంతో వ్యధననుభవించాను. దాంపత్య జీవితంలోని సుఖానుభూతులను రుచిచూచిన మిత్రులనేకమంది తమ అనుభవాలను విశదీకరిస్తున్నపుడు నామనస్సు

ఏకాంతంలో ఘొల్లున ఏడుస్తుంది. ఎవరూ చూడకుండా నా కన్నీళ్ళు నేనే తుడుచుకున్నాను. విని నవ్వుతారని నాకు తెలుసు గురూ గారూ! అయినా మీతో చెప్పుకోవలసి వచ్చింది...."

అతని ముఖం చూస్తుంటే జాలి వేసింది నాకు. అతను ప్రేమించిన మాట నిజమైతే, ఆ విషయం సూటిగా ప్రియురాలికి చెప్పుకోవచ్చు. అదే అడిగాను నేను.

అతను వెర్రిగా నవ్వాడు.

"ఏమని చెప్పాలి గురూ గారూ! చెబితే, ఆ తరువాత ఆమె నోటినుంచి ఏమి వినాల్సి వస్తుందోనని భయం. ఆమె-నిన్ను ప్రేమించడం ఏమిటి? అంటే - ఏం చేయాలి?"

సోమరాజు భయానికి నాకు నవ్వొచ్చింది. "మరి అంత ధైర్యంలేనివాడివి ...." అంటూ ఆగిపోయాను.

అతని కళ్ళు చిత్రంగా మిలమిలలాడాయి. అది నా అధైర్యం అంటారు మీరు కాని. అది నా బలహీనత అనండి. నా చేతకాని తనం అనండి. నాకు ధైర్యం లేకకాదు. అర్ధరాత్రి స్మశానభూమిలో నిద్రపొమ్మంటే-హాయిగా నిద్రపోతాను-కాని! 'నిన్ను ప్రేమించాను' అని ఆమెతో చెప్పలేకుండా ఉన్నాను...."

మొదటి ఆట సినిమా విడిచారు. కత్తి యుద్ధాలూ, కుస్తీ పోటీలూ చూచి జనం గట్టిగా అరుస్తూ మా ముందునుంచి జట్లు జట్లుగా వెడుతున్నారు. మా సంభాషణ ఆగిపోయింది. దూరంనించి ముకుందరావు-చిరునవ్వు ముఖంతో మావైపు రావడం గమనించాము.

"అయ్యా! నమస్కారం. అనుకోకుండా సాక్షాత్కరించారు" అన్నాడు ముకుందరావు.

"ఆ మాటలనుంచీ నీకోసమే చూస్తున్నాం మా వయ్యా. నువ్వేమో ఎక్కడెక్కడో తిరుగుతూ కడకు సినిమాలో కూర్చున్నావాయె." అన్నాడు సోమరాజు.

అతని మాటలను పట్టించుకోనట్లు, ముకుందరావు నా వంక తిరిగి. "ఏమి స్వామీ? ఇన్నాళ్ళకు అకస్మాత్తుగా మేము జ్ఞాపకం వచ్చామన్నమాట...."అన్నాడు.

"అన్నయ్యగారు అంత మాట అనకూడదు. ఉద్యోగ ధర్మంలో ఒక ఊరినుంచి మరో ఊరికి బదిలీ కావలసి రావడం కారణంగా-బ్రతుక్కి స్థిరత్వం కలగడంలేదు. గుంటూరులో కొన్నాళ్లు - ఆపై విజయవాడ-మరి రెండు నెలలకే శ్రీకాకుళం-ఆతరువాత చిత్తూరు....ఇల్లా ఉద్యోగం నా ముక్కుపట్టి ఈడ్చుకుపోతున్నది. అంచాత ఇన్నాళ్ళూ వీలుకలగలేదు ....' అని సంజాయిషీ చెప్పుకున్నాను.

సోమరాజు ఆవలించాడు. నాకూ నిద్ర ముంచుకు వస్తున్నది."నడవండి-వెడదాం" అన్నాడు ముకుందరావు. ముగ్గురమూ నడక సాగించాము.

ముకుందరావు ముచ్చటైన వ్యక్తి.


Phone 153 GUNTUR

WITH BEST COMPLIMENTS

FOR DIWALI.

Sri Venkateswara Book Depot, AND

The city Fine Binding Works,

MAIN ROAD, GUNTUR-3

AND TECHNICAL PUBLISHERS - NARASARAOPET.

ఇందిరకు సరైన జోడు. ఓ వ్యం జంటలు వెతికినా. సరిగా అతికిన జంట అరుదుగా కనిపిస్తుంది....

ఆవలింతలతోనే మంచమెక్కాను. గత రాత్రి నిద్రలేమీ, ఆపై ప్రయాణ బడలిక మత్తుగా నాకళ్ళను మూసివేశాయి. ఆదమరచి. హాయిగా నిద్రలోకి జారిపోయాను.

ఒకరాత్రివేళ మెలుకువ వచ్చినట్లైంది. గదిలో ఎవరో కదలుతున్న సవ్వడిలాగా వినిపించింది. కళ్ళు తెరవాలని ఎంత ప్రయత్నించినా వీలుకాలేదు. మత్తునుంచి కోలుకోలేక పోయేను. కంకణ నిక్వాణం కాబోలు. మల్లెపూల సన్నని వాసన మధురంగా దూరంనుంచి తెలిపేస్తూ ఉంది.

కలలు చిత్రమైనవే. కాని. ఎన్నడూ పగటి కలలోని ఆనందాన్నైనా అనుభవించి ఎరగనివాడిని. కల అని తెలుస్తూనే అను కోనా? మెలకువ అనుకుంటానా? కను రెప్పలు మత్తుగా ఉన్నాయి.

ఎంతటి విశ్రమించినాసి గంట అయి దవగానే లేచి కూచోలం అలాటు. మెలకువ వచ్చేసింది. బయట వర్షం పడుతూ ఉన్నట్లుగా ఉంది. కిటికీ కైపు చూశాను. హోరున వర్షం కురుస్తూఉంది. పక్క వదలేను. ఆ కంతమూ దుప్పటి కప్పుకుని మరోగంట నిద్రపోదామని. మెల్లగాలేచి, దుప్పటికోసం వెదకబోయాను. పక్కమీద నలిగిన మల్లెపూలు వక్కువ తగిలాయి. ఒళ్లు జలదరించింది.

తెల్లటి దుప్పటి పగభాగంలో కలవెంపు పరచుకున్న నలిగినమల్లెపూలు రాత్రి నా మెలకువా - కలాకాని అనంగ్ధ స్థితిని జ్ఞాపకం తెచ్చాయి. అప్పుడు ఆ రాత్రి నా గదిలో స్త్రీ పొలకువ కవిపించిం .

తను వంతా దహించిపోయి నట్లయింది. మనసు రెండు క్షణాలు ఘోరంగా దుఃఖించింది. చలిరాత్రి - వర్షం పడుతున్నవేళ మల్లెపూల సువాసన గుబాళింపు కంకణ నిక్వాణం మెలకువ కలిగిస్తే-మత్తుగా కన్ను మూసుకున్నా తెలివిలేని తనాన్ని దూషించుకున్నాను. ఏదో పోగొట్టుకున్నవాడిలా ఆక్షణం ఆవేదన పడ్డాను.

అదే సమయంలో - ఇందిర గదిలోపలికి వచ్చింది. చిరునవ్వుముఖంతో, నుదుట ఎర్రగా పండిన కుంకుమ బొట్టుతో, చీర చెరగు చాటునుంచీ ధగధగలాడుతున్న మంగళసూత్రాలతో ఎదుట నిలుచున్న ఇందిరను సూటిగా చూడలేక అవమాన భారంతో తలవాల్చుకున్నాను.

తూరుపున తెలిరేకలు విచ్చుకోలేదు. చిరు చీకటి వెలుగుతో కలిసిపోయి చిత్రంగా ఉంది,

'లేవండి! లేచి ముఖం కడుక్కో! ఇవ్వాళ చిరంజీవి పుట్టినరోజు....' అంది ఇందిర.

ఇందిర ముఖాన్ని చూచాను. ఆమె ముఖంలో ఆనందం మూర్తీభవించి ఉంది. చిరునవ్వు తెచ్చిపెట్టుకున్న ముఖంతో "సరిగా సమయానికే వచ్చానన్నమాట - ఇవాళ బాబు పుట్టిన రోజని ఆకాశవాణి నాకు చెప్పినట్టేసుస్తు" అన్నాను.

"నా కొడుకు...." అనేసి నవ్వింది.

ఆ నవ్వు నిజంగా శూలమై గుచ్చుకుంది. అవును మరి - చిరంజీవి ఆమె కొడుకు కదా!

'బాబును చూపించమని అడుగుతావేమో ననుకున్నాను. నువ్వు అడక్కుండా ఎట్లా చూపించను? బాబును చూసి, అప్పుడు చెబుదాం బాబు నా కొడుకు అవునో కాదో....'

ఇందిర అన్న చివరి మాటలు నాలో అపహాస్యాన్ని కలిగించినమాట నిజం. మరి మంచంపై కూచోవాలనిపించలేదు.

ముఖ ప్రక్షాళనాదికాలు పూర్తిచేసుకుని, వెచ్చని నీటస్నానమాడి, తలతుడుచుకుంటూ, హాలులోకి అడుగుపెట్టానోలేదో- "చిన్నాన్నగారికినమస్కారం"అన్న చిరంజీవి గొంతు వినిపించింది.

ఎం... క్రాపువాడు, ఎర్రని చాయ వాడు, ఏడేళ్ళవాడు - తెలతెల్లవారకుండానే ముస్తాబై-చేతులు ముకుళించి చిరునవ్వు ముఖంతో నా ఎదురుగ్గా కనిపించాడు.

నాలుగు క్షణాలు అల్లానే నిలబడ్డాను. అతని ముఖంవంక చూస్తూఉంటే - ఎంతో ముచ్చటగా ఉంది! చటుక్కున బాబును రెండు చేతులా పొదవిపట్టుకుని, అమాంతం పైకెత్తి అతని చెక్కిలిపై చిన్న ముద్దు పెట్టాను. నవ్వుతున్నాడు, ఆ బుల్లిపెదాలపై చిరునవ్వు ఎంతఅందం దిద్దుకుందని! మళ్ళీ ముద్దుపెట్టుకున్నాను.

బాబును కిందికిదింపి, 'నీపేరేమిటోయ్!' అని అడిగాను.

చెప్పాడు - "రాజా!" అని.

నిజంగానే రాజాలా ఉన్నాడు. కాని, ఆపేరుమాత్రం నాకు నచ్చలేదు.

'రాజా! వెయ్యేళ్లు బ్రతుకుతండ్రీ! మీనాన్నపేరు నిలుపు. నీ నీడను వేయిమంది బ్రతికేటట్లు చెయ్!' అని మనసులోనే బాబును దీవించాను.

అతని భుజంమీద చేయివేసి- మెల్లగా నడుస్తూ గదిలోకి వచ్చాను. లాల్చీ తొడుక్కుంటూ, అద్దంలో చూచుకున్నాను. సంతృప్తి నాముఖంలో వెలుగుతూ ఉంది. అద్దంలో రాజా నా ప్రక్కన నిలబడి ఉన్నాడు, తల దువ్వుకుంటూ, ఒళ్లు మరచి, ఈలపాట అందుకున్నాను.

'ఈలపాట కచ్చేరీకి సాయంకాలం సమయం కేటాయించవచ్చుగాని - టిఫిన్ చల్లారుతోంది. మీ అన్నయ్యగారు ఎదురు చూస్తున్నారు.' అని హెచ్చరించింది ఇందిర.

ఇడ్లీకి. కొబ్బరిపచ్చడికీమంచిస్నేహం. అందునా పరిచితుల పజ్జన ఆరగింపు

---

'నువ్వసలు పనిచేస్తుంటావా?' అని అడిగాడు జడ్జి ముద్దాయిని.
'అప్పుడప్పుడు' ముద్దాయి సమాధానం.
'ఏం పనిచేస్తావు?'
'ఏదో ఒకటి.'
'ఎక్కడ?'
'ఎక్కడో ఒక చోట.'
'జడ్జికి వళ్ళుమండింది. వాణ్ణి జైల్లో పడేయండి.' అన్నాడు.
ముద్దాయి ఆగి 'ఉండండి. నన్నెప్పుడు విడుదలచేస్తారు?' అని అడిగాడు.
'ఎప్పుడో ఒకప్పుడు' జడ్జీ సమాధానం.

మరింత రుచికరంగా ఉంటుంది. రాజా నా ప్రక్కనే కూర్చున్నాడు. ఆ ప్రక్కగా ముకుందరావూ. అతని ప్రక్కను ఇందిరా కూచున్నారు. బయట సన్నగా జల్లుపడు తున్నది. మౌనంగా తింటున్నాను.

'రాజారావుగారూ! రాజాపుట్టిన రోజుకు సరిగా మీరు మా యింటికి రావడ మాకు చాలా సంతోషంగా ఉంది' అన్నాడు ముకుందరావు.

క్రింద దంతాలకూ, పైదంతాల మధ్య వైరాన్నిరేపి, బయట చినుకూ చినుకూ మధ్య కన్పించే దూరాన్ని చూస్తున్నాను.

కాఫీ త్రాగుతూ - "రాజా మీ అంతటి వాడు కావాలి. మీకు గొప్పపేరు తెచ్చి పెట్టాలి' అన్నాను.

ఆమాటవిని ఆయన నవ్వాడు; ఆ నవ్వులో సంతృప్తి ఉందిగాని, ఆనందం నిండుగాలేదు. ఇందిరవంక చూచాను. ఆమె ముఖం దించుకుని వుంది.

రాజానేనూ కేరమ్స్ ఆడేందుకు కూచున్నాం బోర్డుమధ్యలో ఎర్రగా వెలిగిపోతూ ఇందిర ముఖాన కన్పించిన కుంకుమ బొట్టుమాదిరి రెడ్‌కాయిన్. దానిచుట్టూ తెల్లగా నల్లగా బిళ్ళల సమూహం. నీతి తెల్లగా, అవినీతి నల్లగా ఆ ఎర్రదనం చుట్టూ అందంగా చిత్రంగా అలముకున్న విచిత్రం నాలో అనేకానేకమైన ప్రశ్నలను లేవదీసింది. రాజా స్ట్రైకర్‌తో కొట్టాడు. మధ్యలో అమర్చిన బిళ్ళలన్నీ నాలుగు వైపులకూ చెదరిపోయాయి. బ్లాక్‌కాయిన్ ఇన్ కాబోతూ ఆగిపోయింది - నిట్టూర్పు విడిచాను. బోర్డులో బిళ్ళలుచెదరిపోయాయి. బుర్రలో మొలచిన ప్రశ్నలు మాత్రం అట్లానే వుండిపోయాయి.

సోమరాజు వచ్చాడు. అతని ముఖాన్ని పరీక్షగా చూచాను. రాత్రంతా నిద్ర లేని విధంగా అతని ముఖం పీక్కు-పోయింది. కళ్లు లోతుకుపోయి, అతనిలోని చీకాకును వ్యక్తంచేస్తూ ఉన్నాయి.

నీతి అవినీతుల వంటి బిళ్ళలతో మరి ఆడాలనే బుద్ధి పుట్టలేదు.

"రాజా: కూచోవోయ్. రాజా రాజు ఆడితే కారమ్స్ గమ్మత్తుగా ఉంటుంది. అన్నాను.

సోమరాజు కూచుంటూనే స్ట్రైకర్‌ను చేత్తో తీసుకుని, కాయిన్స్ పై దండయాత్ర ప్రారంభించాడు. తెల్లబిళ్ళ ఒకటి గమ్మత్తుగా గంతులేస్తూరంధ్రంలోదూరింది, సోమరాజు నిజంగానే జాలివేసింది నాకు.

"రాజా వర్షం తగ్గిందనుకుంటాను...." అంటూ బయటికి చూశాను. చినుకడం తగ్గింది.

"కారమ్స్ కేం తొందరొచ్చెగానీ-రా! కోదండరామస్వామి వారి ఆలయంలో కూచుని కబుర్లు చెప్పుకొందాం" అన్నాను. సిగరెట్ చివర ఎర్రరంగు పూస్తూ.

నిజంగా అందమైనకోవెల అది. ప్రశాంతత విరిసిన, సుందర దృశ్యాల మధ్య కోదండరామస్వామి కావాలని కొంప కట్టుకున్నట్లుగా ఉంది. కోవెల చుట్టూ తెల్లటి పావురాలు గూళ్ళ వంటి చోట్లు ఏర్పరుచుకుని, మిడుతూ మిడుతూ చూస్తూ, శీతల పవనం ఒంటి మీద ఏర్పరిచే చిత్రమైన అనుభూతిని అనుభవిస్తూ ఉన్నాయి. కోవెల ప్రాకారానికి నాలుగు వైపులా పచ్చటి పొలాలు. దూరంగా ప్రక్కనున్న పల్లెదృశ్యం. ఇదంతా చూస్తూఉంటే, గతంలో ఆ ఊళ్లో నిదురించిన రాత్రి ఒకటి తలపున మెదలుతూ ఉంది.

"రాజా! నీ కొక సలహా చెప్పదలచుకున్నాను. పాటిస్తావా ?"

అకస్మాత్తుగా తత్వబోధన ప్రారంభించేసరికి సోమరాజుతెల్లబోయాడు. కొన్నిక్షణాల పర్యంతం కిమ్మనకుండా కూర్చున్నాడు. అ తరువాత తలూపాడు.

"ప్రేమించానని చెప్పేందుకు ధైర్యం చాలడం లేదు నీకు. నీ ప్రేమను నీ గుండెల్లోనే దాచుకో! పూర్తిగా మరచిపో! కొన్నాళ్ల పాటు తెచ్చి పెట్టుకున్న ఆనందంతో, ఖులాసాగా బతుకు."

సోమరాజుకు ఈ బోధన నచ్చలేదల్లే ఉంది.

ఎర్రగా చూచాడు. తలవాల్చుకుని, "క్షమించండి గురూ గారూ! ఆ విషయం మీతో చెప్ప కూడదనుకుంటూనే చెప్పాను. ఎందుకు చెప్పానా అని యిప్పుడు బాధ పడుతున్నాను. దయచేసి ఆ విషయమై యిక ప్రస్తావించకండి"

కన్ను విప్పితే కనిపించిన మల్లెపూలనించి ఈ ఉదయం పూట జరుగుతున్న ప్రతి సంఘటనా అద్భుతంగా, అనుపమానంగా అనుభూత మౌతున్నది.

"నూతిలో పడ్డవాన చినుకును పైనున్నవాడైనా తిరిగి తీసుకోలేడు. కాలుజారినా తీసుకోవచ్చుగాని, నోరుజారితే లాభంలేదని పెద్దలన్నమాట. నీ విప్పుడు పశ్చాత్తాప పడినా ప్రయోజనం లేదు. నీ ప్రేమ విషయమై ప్రస్తావించకుండా ఎట్లా ఉండమంటావ్? ఆ మాటకొస్తే-అసలు నువ్వు ఆ విషయం నాతో చెప్పకుండానే ఉండవల


## దీర్ఘరోగంలకు ఉత్తమ వైద్యము



నపుంసకత్వము, హస్తప్రయోగం, అంగము సన్నగిల్లి కురచ అగుట, శుక్లనష్టము సంభోగ కాలమందు అతృప్తిన్ని ఒక దోషితో ఎన్నడును కని విని ఎరుగనంత వీర్య స్థంభన కలిగి హాయినిచ్చును. స్త్రీ కోరు ప్రతి పురుషుడు వాడతగినది. ఉబ్బసము (దమ్ము) బోదకాళ్ళు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపునెప్పి, చెవుడు, పోష్టుద్వారా గ్యారంటి వైద్యము చేయబడును.

**శ్రీ బాలాజీ వైద్యశాల, డా: పి. కుమారస్వామిదేవర**
**టి. బి. రోడ్, తెనాలి. (ఏ. పి.)**

సింది. అయినా పెద్దవాడిని. నీ బాగుకోరిన వాడిని చెప్పినా తప్పులేదు."

నామాట లింత సూటిగా దుసుకు వస్తా యని తలచిన వాడుకాడేమో ఆతను శిల్పం మాదిరి చూస్తున్నాడు.

"రాజూ! నీ కళ్లు చూస్తూ ంటే బాధ కలుగుతోంది. నీ మీద జాలేస్తోంది. తల చుకు తలచుకు బాధపడడం వల్ల కొంచె మేనా ప్రయోజనం లేదు. పో, ఆమె ఎవరో నాతో చెప్పు - నేను ప్రయత్ని స్తాను...."

సోమరాజు అదిరిపడ్డాడు.

"నన్ను సుపూ కాడూ: నన్ను క్షమిం చండి. ఆమె ఎవరో మీ తో చెప్పేంత సిగ్గుమాలినవాణ్ని కాను. మీ తో చెప్పి, మళ్ళీ ఈ ఊళ్ళో తల ఎత్తుకు తిరగ్గ లనా! అతని కంగారు చూస్తూ ఉంటే నవ్వొచ్చింది.

"తాపీగా కూర్చో రాజూ! ఓ కథ చెబుతాను." అన్నాను. అంటూ అతని కళ్లలోకి సూటిగా చూశాను. ఏన్నా అతను గుచ్చిగుచ్చి చూస్తున్నాడు.

"కథలన్నీ చిత్రంగా ఉంటయి. కాని. కొందరి బ్రతుకులు కథల కంటేనూ చిత్రంగా ఉంటాయి. మనం ఊహించని విధంగా ఎన్నో సంఘటనలు జరుగుతాయి. రంగారావని ఓ అబ్బాయి ఉన్నాడు. అతనూ, సుశీలా చిన్నప్పట్నించీ కలిసి పెరిగారు. సుశీల అచ్చంగా రంగారావు మేనమామ కూతురు. పెద్దైంతర్వాత యిద్దరూ పెళ్ళి చేసుకోవాలను కున్నారు. వాళ్ళిద్దరూ జంటగా బ్రతకడం అందరికీ యిష్టమే! కాని, నచ్చనిదల్లా సుశీల తల్లికి. చిత్రం చూశావా! రంగారావు ఉద్యోగి అయినాడు గనుక, అతనితోబాటు సుశీల కూడా ఊళ్ళు తిరగవలసి వస్తుం దన్న భయంతో ఉద్యోగికి తన కూతురు నిచ్చి చేయడానికి మొరాయించింది ఆమహా తల్లి. సుశీల తండ్రి ఆమెను బ్రతిమాలాడు. గుడ్లురిమాడు. చిన్నప్పట్నించీ కలిసి బతికిన వాళ్ళను విడదీయకే అని బుద్ధిగించి చెప్పాడు. అయినా ఆరాయి కరిగించుకో లేదు. "నసేమిరా రంగారావుతో నా పిల్ల పెళ్ళి జరక్కూడదని" పట్టుబట్టింది. రాజూ! చూచావా! ఒక చిన్న కారణం-రంగారావు కర్మంకాలి ఉద్యోగండో అడుగు పెట్టాడు. పోనీ, ఈ విషయం అత నికి తెలియజేస్తే అతను ఉద్యోగం మానేసి ఉండేవాడేమో! అతనికి చెప్పలేదు. ఒక మూకామందుతో సుశీల పెళ్ళి స్థిరమై పోయింది."

కథ చెబుతూ ఉన్నానన్నమాటే గాని, నామనసు మండిపోతూ ఉంది. ఆవేశం ఉబు కుతున్నది. సోమరాజు వింటూకూచున్నాడు.

"సుశీల కుంకాలు పుచ్చుకున్నారు. ఆ తరువాత రంగారావుకు తెలిసింది. అతనేం చేయగలడు? తీరా-ఆ మూకాముదు....

ఆగిపోయాను. ఏం చెబుతున్నాను? ఒళ్ళు తెలీని ఆవేశంలో ఏదో చెప్పబోయిన నా తెలివితక్కువను నిందించుకున్నాను. వెంటనే మాటమార్చి-

"రంగారావుమనసునాయిచేసుకున్నాడు. జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోవాలని దుకు నిర్ణయించుకున్నాడు. చూచావా! రాజూ! "అయ్యో! ఇంత జరిగిందా!" అని ప్రశ్నిస్తూ చోదడం వల్ల ప్రయోజనం లేదు. ఆ నీ సంగతి: ఆమెతో చెప్పగలి గితే వాని తరువాతి మాటవేరు. లేదా, మనసు రాయి చేసుకో! ఆ మాట మరచి పోయి, మనస్సును వేరు విషయాలమీదికి మళ్ళించి ఈ విచారాన్ని, ఈ దుఃఖాన్ని మరచిపోయేందుకు ప్రయత్నించు" అన్నాను.

సోమరాజు తన మౌనాన్ని భగ్నపరచి, "సుశీల పెళ్ళి జరిగిందా?" అని అడి గాడు.

నవ్వాను.

"పెళ్ళి జరిగింది. కొడుకుపుట్టాడు."

సోమరాజు దిగ్గున నాముఖం చూచి, "రంగారావంటే...." అని అడిగాడు.

"రంగారావు నా స్నేహితుడు. వాడి బ్రతుకు ఇప్పుడు హాయిగానే ఉంది...." అన్నాను.

మధ్యాహ్న భోజనానికి కబురువచ్చింది. కబురు తెచ్చినవాడు అప్పన్న. ఎర్రపంచ కట్టి, ఖద్దరు బనియను తొడిగి, బుర్ర మీసాలతో ఎల్లవేళలా ఇంతక్కానవ్వుతూ వుంటాడు.

సోమరాజుకూడా ఇదివరలో ఇంత ఖులా సాగానూ ఉండేవాడు.

భోజనానంతరం ముకుందరావుతో నా ప్రయాణం సంగతి చెప్పాను. అతను ఇబ్బందిగా ముఖంపెట్టి, 'అదేమిటండీ! ఎట్లావచ్చారో అట్లానే వెళిపోతా నంటా రేమిటి? నయం, నాలుగు రోజులుండి వెడుదురుగాని' అన్నాడు.

ఆరోజే వెళిపోవాలని పట్టుబట్టాను. ఏమూలనించి మేఘాలు ఎక్కివచ్చాయో గాని - కుంభవృష్టిగా వాన కురవడం ప్రారంభించింది. నేను వెళిపోతానని చెప్పి నప్పుడు మ్లానమైపోయిన ఇందిర ముఖం వికసించింది.

'ఇంత వర్షంలో ఎక్కడికి వెడతావు బావా! చూచినవాళ్ళు నవ్విపోగలరు. పోనీ ఇవాల్టికి ఆగు. రేపు వర్షం తగ్గితే తెల్లవారు తూనే బస్సెక్కవచ్చు.' అంది ఇందిర.

హోరున కురుస్తున్న వర్షంలోకి చూస్తూ నిలబడ్డాను. గాలికి చల్లని జల్లు కిటికీలోంచి గదిలోకి వస్తూవుంది. ప్రశ్నలనేకం మది లోకి ప్రవహిస్తున్నాయి! ఈ రాత్రికి నేనీ యింట్లో గడపలేను. నా సంయమనం చట్టు బండలై పోతుంది. ఏడేళ్ళుగా దూరంగా గడిపిన నా మమత బ్రద్దలై తీరుతుంది. నా బాధ ఎవరితో చెప్పుకోను! అకాశం నల్లగా వుంది. బయట దృశ్యాలు కనిపించడం లేదు. ఒకే ధుకితిలో వర్షం కురుస్తూ ఉంది.

ఇందిర చుట్టూ మనస్సు పరుగెడు తున్నది. రాజా నా ప్రక్కనే కూచున్నాడు. ఏవేవో ప్రశ్నలడుగుతున్నాడు. ముకుంద రావు నవ్వుతూ విశేషాలు ఏకరువు పెడు తున్నారు. బుర్రలోకి ఏవేమీ ప్రవేశించ డంలేదు. లోకమంతా నిండిపోయినట్లు మన సంతా తనే అయినట్లు ఇందిర నన్నుమింగి వేస్తూంది.

సాయంకాలమైంది. చీకటి అలిమింది. దీపాలు వెలిగాయి. భోజనాలు అయినాయి. మనసంతా బరువై పోయింది. ఎవ్వరితోనూ ఒక్క పలుకైనా లేకుండా గదిలో మంచం మీద పరున్నాను.

సోమరాజుకు చెప్పిన రంగారావు కథ నిజమే! అందులో కొంచెమైనా కల్పన లేదు. కాని రంగారావు బదులుగా నాపేరు

కథలోయిమడాలి. సుశీల పేరక్షరుదులు ఇందిర పేరు అమర్చాలి. అది నాకక

ఇందిరను మనసార ప్రేమించాను. ఆమె నన్ను పెళ్లిచేసుకోవాలని ఉబలాట పడింది. కాని, నాకు తెలియకుండానే ముకుందరావుతో ఇందిర పెళ్లినిశ్చయమై పోయింది. ఆ తరువాత తెలిసీ ప్రయోజనం లేదు. ఆ విధంగానైనా ఇందిర సుఖపడితే ఇంత కథ జరగవలసిన పనేలేదు.

మా మేనత్త మాణిక్యాంబ కోరుకున్నట్లు ఆస్తిపాస్తులు కలిగిన అల్లుడే సమకూరాడు. అదృష్టం చిత్రమైన గుణంకలది. అది చేతికందినట్లే అంది రూపు మార్చుకుంటుంది. ముకుందరావు సుందరుడు. వలసినంత దేహసౌష్టవం గలవాడు. ఇందిరకు అన్నిటా జోడైనవాడు. కాని, పసుపు కుంకుమలు పుచ్చుకున్న తరువాత మా మామయ్య సుందర్రావుగారికి తెలిసిన భయంకరమైన సత్యం - ముకుందరావుకు దాంపత్య సుఖం అనుభవించగల అదృష్టం కొరవడిందని. ఈ వార్తవిని. ఆయన హృదయమేకాదు నా గుండెపగిలింది పోనీ ముకుందరావుని పెళ్లిచేసుకునైనా ఇందిర సుఖపడుతుందని ఊహించిన ఆశ కొంతు నొక్కి వేసినట్లయింది.

వివాహమైపోయింది. ఆ మరునాడే మాణిక్యాంబ మంచాన పడింది. క్రమంగా కోలుకోవలసిన ఆమె, బ్లడ్ ప్రెషర్‌తో కన్నుమూసింది. అసలే గాయపడ్డమామయ్య హృదయం మరింత కుమిలి పోయింది. ఓ రోజు ముకుందరావుగారి దగ్గరనుండి ఉత్తరం వస్తే, తొలిసారిగా వారింటికి వచ్చాను.

ఆరోజు ముకుందరావుగారింట శోభన కార్యక్రమం జరుగుతున్నది. రాత్రికి దండ రామస్వామి కోవెల దగ్గర కూమని కుర్రకారుతో కబుర్లుచెబుతూ అక్కడేపడి నిద్రపోయాను. ఒకరాత్రివేళకు మామయ్యా, ముకుందరావూ నన్ను మేలుకొలిపారు. ముకుందరావు ముఖభంగిమా, అనాడు అత గాడన్న ఒక్కోమాటా నా హృదయంలో యిప్పటికీ-అచ్చంగా యిప్పటికిప్పుడు జరుగుతూ వున్నట్లుగా ఉంది.

'నాకు తెలుసు-నేను సుఖం అనుభవించలేనని. అలా అని నాకు కోరికలుండవని అనుకోవద్దు. నావంశం నిలబడాలి. నా యింట పసిపాప నడయాడాలి. కాని ఎట్లా? నోరువిప్పి - ఏమనిషీ కోరని కోరిక కోరుతున్నాను. మీ యిరువురి ఆనందాన్నీ నేను నాశనం చేశాను. కాని, నన్ను దూషించవద్దు. నామీద ద్వేషం పెంచుకోవద్దు. ఈ ఒక్కకోరికా తీర్చండి!"

ఏ కథా ఇంత విచిత్రంగా జరగదు! ఏమనిషీ ఇంత నీచంగా ఊహించలేడు. కాని! జరుగుతున్న దేమిటి! నేను నేనుగా ఆనాడు నిలబడలేకపోయాను. అసలైన నేను మాయమయ్యాను. మావయ్య జాలి చూపులూ, ముకుందరావు అభ్యర్థనా నా మనస్సును మాయచేశాయి. నాలోని తెల్లని నీతిభాగం నల్లగా మారిపోయింది. నాలోని సున్నితమైన విచక్షణాజ్ఞానం నశించిపోయింది. అంతేగాక- ముకుందరావుపైనా, మావయ్యపైన - ఇందిర మీదా ఒకవిధమైన కసికలిగింది. అది ప్రతీకారమా! కాకపోవచ్చు! అదో విధమైన కచ్చ. విచిత్రమైన జ్వాల, విచిత్రమైన కోరిక.

కళ్ళు మూసుకుని పడుకుని వున్నాను. ఇన్నేళ్ళ తరువాత ఆరాత్రి నాలో ఏర్పడిన పశుత్వాన్ని తలచుకోడానికి సిగ్గుగా ఉంది. అసహ్యం కలుగుతోంది. ముకుందరావు కోరినట్లు వంశాంకురం ఏర్పడింది. కాని, నాలోని నీతినేర్పిన మానవుడు ఏటికి నడిచాడు. ఈ నాటి, పశ్చాత్తాపం చెందిప్రయోజనం లేదని నాకుతెలుసు.

ముకుందరావు నపుంసకుడైతే, అతను పెళ్ళిచేసుకోవడంలో పొరపాటు చేశాడు. ఉత్తమారానికి సుఖాన్ని చేకూర్చలేని తన అసమర్థతను తనకు తనై క్షమించుకోలేనని అతనెరుగును. అయినా అందరిలాగే తనకూ ఓభార్య కావాలి. ఆభార్య కడుపు పండాలి, వంశాంకురం ఏర్పడాలి. నవ్వుతూ పేలుతూ నట్టింట ఆ చిగురు నడయాడాలి. "ఫలాని వాని కొడుకు" అని నలుగురూ చెప్పుకోవాలి. అలాగని చిన్నతనం నించీ భార్యాభర్తలుగా మెలగిన తమను విడదీయడం క్షమించరానినేరం. అతనికి ఆ విషయం తెలియక పోవచ్చు. దానికి ముఖ్యంగా బాధ్యురాలు మాణిక్యాంబ. ఫలితం అనుభవించడం మాటటుంచి, ఆమె నిర్ణయం కూతురుకు కూడా ఏమాత్రమూ సుఖాన్నివ్వలేకపోయింది. సుందర్రావుగారి బాధ్యత కూడా లేకపోలేదు. కాని, ఆయన నోరులేని జీవుడు. చక్రం తిప్పడం చేతకాని అమాయకుడు. భార్యమాటకు ఎదురాడలేనిమూగ శిల్పం. అన్నిట మధ్యానలిగిపోయిన అమాయకురాలు ఇందిర.

ఇందిరను తలచుకుంటూ ఉంటే ఒకందుకు గర్వం కలుగుతూఉంది. ఏ దేళ్లగా నారాకకోసం ఎదురుచూస్తూ ఉన్నదిగాని, మనశ్చాంచల్యంతో తప్పటడుగు వేయలేదు. నేను ఎదురుగా కనిపిస్తే, ఆమెలోని సంయమనం కరగిపోతూఉంది. రాత్రి నలిగిన మల్లెపూలు జ్ఞాపకం వచ్చాయి.

ఈ రాత్రి ఏం జరుగుతుంతో తెలియదు. కథలనేకం చదివిన నాలోని పాఠకుడు జరగబోయే కథను ఊహించలేక పోతున్నాడు. నిద్రరాదు. ఆత్రంపోదు. బయట యింకా వర్షం పడుతూనేఉంది. హోరు వినిపిస్తూఉంది. గంట పదికిపైన కావచ్చు! తలుపులు గడియపెట్టిన చప్పుడు వినిపించింది, ఓరగా కనుతెరచి చూచాను.

ఇందిర - ఏడేళ్లు నాకోసం ఎదురుచూచిన ఇందిర. నేను తప్ప పరాయివాడి పేరైనా స్మరింపనేరని ఇందిర. భర్తనించి సుఖాన్ని పొందలేని అమాయకురాలు.

కళ్ళు మూసుకుని పడుకున్నాను. ఏం జరుగుతుందో ఊహించడం ప్రారంభించాను. ఏడేళ్ళనాడు - ఆ రాత్రి మావయ్యా జాలిచూపులూ, ముకుందరావు ప్రార్థనా

---


దీపావళి ఒక ప్రత్యేక సంచిక

జ్యోతి ఒక అందమైన పండుగ

ఒక్కొక్కకథ ఒక్కొక్కదీపం

మొత్తంసంచికఒక ఇంద్రచాపం


---



నన్ను నన్నుగా నిలబడకుండా చేశాయి. నేను వాళ్ళకోరికలకు ఉపకరణగా మారి పోయాను. కాని, ఈనాడు _ నాలోని నీతి మనిషి వెళిపోకూడదు. నా సంయమనానికి ఈరోజు మంచి నిదర్శనంగా నిలబడాలి. ఇందిర కనుచూపులో నేను నిలబడకపోతే, ఆమె నీతిగా బతగ్గలదు. సందేహం లేదు. ఆమె సంయమనం నన్ను చూస్తే కరిగి పోతుంది. దానికి ఆస్కారం కలిగకుండానే ఆ మధ్యాహ్నం వెళిపోవాలని చూచాను.

మల్లెపూల మెత్తనివాసన. బయట ఆరం నించి లోకం మీదికి జారిన చలితెర, సొగసు

నవిండా అలుముకున్న మగువ! ఈ ఏకాంతపు అద్దం పగిలిపోతే బావుణ్ణు. ముకుందరావు తప్పులేదు. అతనిని ఇందిర వంచించడంలేదు. అంతే అని, ఇందిర పరదార కాకపోతుందా!

నా ప్రవర్తన నా చదువును చట్టుబండలు చేయకూడదు.

ఇందిర అనుకుంటున్నవాడికి నా నిశ్చలత్వం చెదరిపోకూడదు.

"బావా!"

మెల్లగా మెత్తగా పిలిచింది. పలక్కపోతే కదల్చిచూచింది.

'ఏం నిద్రబావా యిది-' అని చెవిలో గుసగుస లాడింది. గట్టిగా కుదిపింది-నిట్టూర్చింది. నా తొడ గట్టిగా గిచ్చింది. నిద్ర పోతున్నవాడిని లేపడం సాధ్యం కాని - నాలోని నీతిమనిషి మెలకువగానే ఉన్నాడు.

ఇందిర ఎడల జాలి కలుగుతున్నది. ఛీ ఏం బతుకు ఆమెది. జీవితం నేర్పిన సుఖపాఠాల విలువెంత? నీతిముళ్ళ కంచెకాగా, పరువు ప్రతిష్ఠలు కమ్చాకోలలై కట్టుకున్న

మొగుడికీడన, రహస్యంగా గుండెల్లో కన్నీళ్ళు కారుస్తూ, లీలగా ఒక్కొక్కసారి మెదలుతున్న ఒకే ఒక సుఖానుభూతి మీది ఆశతో ఏడేళ్లు గడిపింది ఇందిర.

నిద్ర రావడంలేదు. ఇందిర నాప్రక్కను చోటు చేసుకుంది. ఆమెగుండెమీద చదివాను.

"బావా! నా అదృష్టం యింతే! నాకు విచారం లేదు. ఇంత చాలు. నా మనసు నీ కొక్కడికే తెలుసు: నువ్వు నిజంగా నిద్ర పోవడంలేదని నాకు తెలుసు. నీ కోరిక ఏదైతే ఉన్నదో - అదే నెరవేరనియ్."

నిద్రలో కదలినట్టు ఆమె తలపైన నా చేయివేసి, మనసులోనే ఆశీర్వదించాను.

"నీతిగా బతుకు. మంచి మనసును కొంచె పరుచుకోకు. ఆశను తీర్చుకోవడంతో అది అంతరిస్తుంది. ఆ ఆనందం ఎంతవరకే! నీతికి కట్టుబడి బతికితే కలిగే సంతృప్తి ముందు అది తీసికట్టు..."

అయిదు గంటలకే మెలకువ వచ్చింది. కళ్ళు తెరచి చూశాను. బయట వెలుగులేదు. ఇందర నా కాళ్ళ దగ్గర కూర్చుని ఉంది. ఆమె కళ్లు ఎర్రగా ఉన్నాయి. ముఖం మీది కాంతిరేఖ కలగింది.

"బావగారికి శుభోదయం" అంది ఇందిర నవ్వుతూ.

"ఇందిరా!"

"చెప్పు బావా!"

"నువ్వు నిజంగానేనా మరదలివి. నువ్వు గెలిచావు. గెలిపించావు. నన్నుబతికిఉండగా మరినిన్ను మరదలచుకోలేదు.కాని, నాలోని నీతిని బతికించి నిన్నుమాత్రంమనసులోంచి తుడిచివేసుకోను. మరి జన్మ అన్నదొక టుంటే..." ఆగిపోయాను.

ఇందిర నా కాళ్లను కళ్ళకద్దు కొంది. మామూలుగా నవ్వుతూ, "నీనీతి బోధలు చాలుగాని- లే బావా! వేడిగా స్నానం చేదుగాని...." అంది.

ఎర్రని ఎండ బయట అందంగా ఉంది. కొబ్బరి ఆకుమీద నిలబడ్డ తెల్ల ముత్యాలవంటి మంచు బిందువులు ఎర్రనై ఖాసించాయి. కడుపు నిండా టిఫిన్ పట్టించి, కాఫీ తాగి సోమరాజు యింటికి బయలుదేరాను. అతనింకా నిద్ర లేవలేదు. మంచం మీద కూచుని, "రాజూ!" అని పిలిచాను. ఉలిక్కిపడి లేచాడు. నన్ను చూచి ఆశ్చర్య పోయాడు."సుబ్బారావుగారూ! మీరు మాయింటికి వచ్చారా! ఈ పూరిగుడిసె ధన్యమైందండీ!" అన్నాడు, ఏడేళ్ళక్రితం నేనెరిగిన సోమరాజులా.

అతనికి నా సలహా బాగా నచ్చినట్లుగా ఉంది. రాత్రంతా నిద్రపోయినట్లు ప్రశాంతంగా ఉంది అతని ముఖం. అతన్ని చూస్తున్నంతలో - ఒక ఘోరమైన సత్యం నాలో కలుక్కుమంది. అతను ప్రేమించిం దెవరిని? ఎందుచేత అతను తన ప్రేమను అభివ్యక్తం చేయలేక పోతున్నాడు? ఒక వేళ అతని ప్రియురాలు అవివాహిత కాకుండా ఉంటే - ఛీ! నిజంగా అతను ఇందిరను చూచి భ్రమపడలేదు కదా! అతనిపై అసహ్యం రగలడం ప్రారంభించింది. కాని, రాజు నా సలహాను పాటించడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ స్థితిలో అతన్ని అసహ్యించుకోడం గొప్ప నేరమే అవుతుంది మరి- తరుణోపాయం?

"రాజూ! మమత పెంచుకున్న వాళ్ళకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. మల్లెపూల మేడ్ని దోట నాలుగుక్షణాలు ఎక్కువగా నిలిస్తే, పూలమీది మక్కువ తగ్గిపోయే ప్రమాదముంది. నీకిష్టమని రోజూ గారెలే తింటే, అవి చేదు కాకపోవు. నీ ప్రేమ సంగతి అంతా గ్రహించిన నేను యిచ్చే ఈ సలహాను కూడా పాటించు. నాతో బాటు హైదరాబాదురా! నువ్వు నా తమ్ముడి వనుకుంటాను. నాతో బాటుంటే నువ్వునామామూలు రాజువౌతావు"అన్నాను.

ముందు సోమరాజు ముఖం ఆశ్చర్యపోయింది. ఆపై అతని కళ్లు ఆనందంతో మెరిశాయి.

మరి రెండు గంటల తరువాత. మా యిద్దరినీ తీసుకుని బస్సు బయలుదేరింది.

●□●


## ఆంధ్రపాఠకలోకానికి 'విజయబుక్స్'వారి కానుకలు

| | |
|---|---|
| ట్రెడిషనల్ ఇండియన్ కల్చర్ అండ్ ఆర్ట్ ఎస్సెన్స్ (ఆంగ్లం) | |
| రచన: శ్రీ వి. ఆర్. నార్ల | రు. 20-00 |
| స్టడీస్ ఇన్ ది హిస్టరీ ఆఫ్ తెలుగు జర్నలిజం (ఆంగ్లం) వివిధ | |
| ప్రసిద్ధ రచయితల వ్యాసాలు-శ్రీ నార్ల షష్ట్యబ్ది ఉత్సవసంఘ ప్రచురణ. | రు. 15-00 |
| అల్పజీవి (నవల) శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి | రు. 4-00 |
| ఆరు సారా కథలు శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి | రు. 2_00 |
| ఇల్లాలి ముచ్చట్లు (వ్యాసాలు) శ్రీమతి పురాణం సీత | రు. 4-00 |
| ఆరాధన (నవల) శ్రీమతి కోమలాదేవి | రు. 4-00 |
| సృష్టిలో తీయనిది (కథలు) శ్రీ వాకాటి పాండురంగారావ్ | రు. 3-00 |
| కలకంఠి (ఇతర కథలు) శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి | రు. 2-50 |

వివరాలకు: "విజయ బుక్స్" మొగల్రాజపురం-విజయవాడ-2కు వ్రాయండి